గొల్లప్రోలులో కొనసాగుతున్న పోలీస్ పికెట్

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పోలీస్ పికెట్‌లో పోలీసు సిబ్బంది

స్థానిక కొత్తపేట ప్రాంతంలో క్రైస్తవులు ఆదివారం ప్రశాంతంగా చర్చిలో ప్రార్థనలు జరుపుకున్నారు. మండలం తహశీల్దార్ రామ్‌కుమార్ ఆదేశాలతో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. వారం రోజులుగా ఆ ప్రాంతంలో పోలీస్ పీకెట్ కొనసాగుతోంది.

పిఠాపురం కొత్త ఇన్‌ఛార్జి ఎవరు.?

- -ఐదుగురు కమిటీపై కార్యకర్తల్లో అసంతృప్తి
- -కమిటీని రద్దు చేసే యోచనలో అధిష్టానం.?
- -స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి
- -ఇన్‌ఛార్జ్ బాధ్యతలు దొరబాబుకేనా...

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను పిఠాపురంలో జనసేన కార్యకర్తలంతా కష్టపడి భారీ మెజారిటీ గెలిపించారు. అయితే ప్రస్తుతం అదే కార్యకర్తల్లో తీవ్ర అసహనం వ్యక్తం అవుతోంది. ఉత్సాహం పూర్తిగా కొరవడింది. సరైన దిశా నిర్దేశం చేసే నాయకుడు కరువవ్వడంతో అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. మరోవైపు పార్టీలో నేతల మధ్య సఖ్యత కుదరడం లేదు. కొందరు నేతలు ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన నడుచుకుంటున్నారు. దీంతో డిసిఎం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు గందరగోళంగా మారాయి. కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియక, తమకు అండగా ఎవరు నిలుచుంటారో అర్థం కాక కార్యకర్తలు అయోమయానికి గురౌతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో సత్తా చాటాలంటే కచ్చితంగా స్థానికుల్లో బలమైన ఒకరికి నాయకత్వ బాధ్యతలు అప్పగించాలి. అందుకే ఇప్పుడు జనసేన పిఠాపురం నియోజకవర్గ కొత్త ఇన్‌ఛార్జ్ ఎవరనేది జోరుగా చర్చలు సాగుతున్నాయి. గ్రామ, వార్డు స్థాయిలో సైతం పార్టీని బలోపేతం చేసే దిశగా కమిటీలను ఏర్పాటు చేసేందుకు పార్టీ అధిష్టానం కొంత కాలం క్రితం ఫైవ్ మ్యాన్ కమిటీని నియమించి సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో పలువురు ఈ కమిటీపై తీవ్ర అసంతీప్తితో ఉన్నారు. ఈ మేరకు ఇటీవల మంగళగిరిలో జరిగిన ఓ ప్రత్యేక సమావేశంలో అధిష్టానం వద్ద మెజారిటీ కార్యకర్తలు తమ అభిప్రాయాలను వెల్లడించడమే కాకుండా స్థానికంగా నెలకొన్న ఇబ్బందులపై ఘాటుగానే స్పందించారు. నాయకత్వ లోపంతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులను వివరించారు. బలమైన స్థానిక నాయకత్వానికి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించాలని కోరినట్లుగా తెలుస్తోంది.

ఫైవ్ మ్యాన్ కమిటీపై అసంతృప్తి సెగలు

గత ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ఒంటెద్దు పోకడలకు పోయి ఒక వర్గానికి మాత్రమే విలువనిస్తూ మరో వర్గాన్ని విస్మరిస్తున్నారన్న విమర్శలు, ఇతర ఆరోపణలు కారణంగా ఆయన స్థానంలో అధిష్టానం ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ఎంపి ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్‌సి పి.హరిప్రసాద్, డిసిసిబి ఛైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, మాజీ ఎంఎల్ఎ పెండెం దొరబాబు, మర్రెడ్డి శ్రీనివాస్‌లతో ఈ కమిటీని నియమించారు. అయితే కొద్ది రోజులకే మర్రెడ్డిని తప్పించి గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన ఓదురి కిషోర్‌కు స్థానం కల్పించారు. కొద్ది రోజులు గడవక ముందే ఈ కమిటీపై కూడా కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఏ సమస్య వచ్చినా ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే అధిష్టానానికి తమ అభిప్రాయాలను విన్నవించారు. కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని అధిష్టానం కమిటీని రద్దు చేసే అవకాశం ఉందంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. పిఠాపురం నియోజక వర్గంలో కొంతకాలంగా పార్టీ వ్యవహారాలను సరిదిద్దే సరైన నాయకుడు కరువైన నేపథ్యంలో అధిష్టానం కూడా ఇక్కడ పరిస్థితులను చక్కబెట్టేందుకు సిద్ధపడుతోంది. దీంతోనే మర్రెడ్డికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలను తప్పించి వేగంగా నిర్ణయం తీసుకున్న అధిష్టానం ఈ కమిటీని అతి త్వరలోనే రద్దుచేసి బలమైన స్థానిక నేతకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు కట్టబెడుతుంది అంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతుంది.

'స్థానిక' ఎన్నికలపై గురి

స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన తన సత్తా చాటేందుకు సిద్ధపడుతోంది. దీంతో నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు జోరుగా సాగుతున్నాయి. అందుకు తగినట్లుగానే అధిష్టానం వేగంగా నిర్ణయాలను తీసుకుంటుంది. పార్టీ గ్రామ, వార్డు స్థాయి కమిటీల నియామకంపై పూర్తిగా దృష్టి పెట్టింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ సోమవారం నుంచి పిఠాపురంలో మూడు రోజులపాటు గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఈ కమిటీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన దిశా నిర్దేశం చేస్తున్నారు.

'పెండెం'కే బాధ్యతలా..?

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం..సరైన నాయకత్వం కరువైన తరుణంలో జనసేన పార్టీ ఆలోచనలో పడింది. పవన్ గెలిచి 18 నెలలు పూర్తవుతున్న ఇంకా పిఠాపురంలో సమర్ధవంతమైన నాయకత్వాన్ని బలోపేతం చేసుకోలేదు. దీంతో పెండెం దొరబాబుకి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగిస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇక్కడ ఆయనకి బలమైన పట్టు ఉండడం, రెండు సార్లు ఎంఎల్ఏగా పని చేయడం, గత 25 ఏళ్ల నుంచి నియోజకవర్గంతో అనుబంధం, బంధు వర్గం, పలు గ్రామాల్లో క్యాడర్ ఉండడం వంటి అనేక అంశాల నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో కలిసి రావచ్చు అనే అంచనాలో అధిష్టానం కనిపిస్తుంది. ప్రస్తుతం కూటమిలో ఉన్న కొన్ని అననుకూల పరిస్థితుల నేపథ్యంలో బలమైన నాయకత్వం అవసరం ఉందని ఆలోచన చేస్తోంది. కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పటికీ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ డిసిఎంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ ప్రభావం పడుతుందని భావిస్తున్నారు. అందుచేతనే కార్యకర్తల్లో నెలకొన్న అసంతృప్తిని తగ్గించి వారికి నాయకత్వ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కమిటీల నియామకాన్ని వేగవంతం చేసింది. మరోవైపు ఇన్‌ఛార్జ్ బాధ్యతల వ్యవహారంలో ఆచి తూచి అడుగులు వేస్తోంది. తన సొంత నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులే ఓటమి పాలైతే తన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందనేది పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నారని సమాచారం. వచ్చే సాధారణ ఎన్నికల్లో దాని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీంతో స్థానిక సంస్థల్లో ఏదో రకంగా గట్టెక్కాలని పవన్ కల్యాణ్ గట్టిగా సంకల్పించుకున్నారు. అందుకనుగుణంగా వ్యూహాలు రచిస్తున్నారు. దానిలో భాగంగానే దొరబాబుకి ఛాన్స్ ఇస్తారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

పెద్దాపురంలో జెండాను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు మహాసభను జయప్రదం చేయండి

ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకూ విశాఖపట్నంలో జరుగుతున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) 18వ అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సిఐటియు, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు పతాకాన్ని విప్పర్తి కొండలరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కరణం ప్రసాదరావు మాట్లాడుతూ ఐదు రోజులపాటు విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కరణం గోవింద్ రాజు, సైపురెడ్డి యువరాజు, తుంపాల శ్రీనివాస్, ఎన్. వరలక్ష్మి, బత్తుల బాలాజీ పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** ఇంద్రపాలెం కెఎస్ రోడ్ సెంటర్లో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు షేక్ బాబ్జి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా, తూరంగి ఆశా వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ విమల మాట్లాడారు. జనవరి 4వ తేదీన విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్‌లో నిర్వహించే బహిరంగ సభలో కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావి వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చింతపల్లి అజయ్‌కుమార్, వాసంశెట్టి చంద్రరావు, చిట్టూరి విజయ్ కుమార్, మంజన్, అనురాధ, రామలక్ష్మి, కృష్ణవేణి, లక్ష్మి, రోజా, వరలక్ష్మి, అరుణ్ కుమారి, లోవరత్నం పాల్గొన్నారు. **ప్రత్తిపాడు** స్థానిక సిహెచ్‌సి వద్ద సిఐటియు జెండాను శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గంజి కామేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు పాల్గొని మాట్లాడారు. విశాఖలో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుందరావు, చంటి, నాగేశ్వరరావు, వీరబాబు, బెనర్జీ, హర్ష, వీరలక్ష్మీ, రామలక్ష్మి, క్ష్మీ, మరియమ్మ, శైలు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణ, మండలంలో పలు ప్రాంతాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సిఐటియు, ఇతర ప్రజాసంఘాల నాయకులు గడిగట్ల సత్తిబాబు, చింతల సత్యనారాయణ, సిరపరపు శ్రీనివాస్, ఎన్.సూరిబాబు, వడ్డి సత్యనారాయణ, తైనాల శ్రీను, తాడిశెట్టి గంగ, తదితరులు పాల్గొన్నారు. **కరప** మండలంలోని ఆరట్లకట్ట, గొడ్డటిపాలెం గ్రామాల్లో సిఐటియు మండల కన్వీనర్ పి.వీరవేణి, సవరపు నాగేశ్వరరావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శ్రీను, ఉందుర్తి చిన్న వెంకటరావు, జె.సురేష్, జి.సత్యనారాయణ, కె.సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

సామర్లకోటలో జెండాను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

21న పోలియో చుక్కలు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 21వ తేదీన ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయాలని డిఎంహెచ్ఒ డాక్టర్ నరసింహనాయక్ ఆదేశించారు. సోమవారం స్మార్ట్ సిటీ హాలులో మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్‌లకు పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు 1594 బూత్ బ్యానర్‌లు, 2898 స్ట్రీట్ బ్యానర్లు, 1594 గోడ పత్రికలు రాష్ట్ర కేంద్రం నుంచి వచ్చాయని, వాటిని సంబంధిత హెల్త్ ఫెసిలిటీలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. మారుతున్న కాలానుగుణంగా మొబైల్ ద్వారా, వాట్స్ యాప్ మెసేజ్ లు పెట్టడం ద్వారా జిల్లా లోని వివిధ శాఖల సమన్వయం, అందరి సహాయ సహకారంతో విజయవంతం చేయాలన్నారు. ఎస్ఎంఒ డాక్టర్ జాన్ జుడే జాషువా పిపిటి ద్వారా పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కెవి. సుబ్బరాజు, ఎన్‌సిడి అండ్ ఆర్‌బిఎస్‌కె డాక్టర్ వి.అరుణ, ఇన్‌ఛార్జ్ డిఎంఒ డాక్టర్ ఐ.ప్రభాకర్, డిపిఎంఒ డాక్టర్ జి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సూరిబాబు

ప్రజాశక్తి - కాకినాడ

ఎం.గంగాసూరిబాబు

సిహెచ్.లోవరాజు

జి.చిన్ని

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎం.గంగా సూరిబాబు ఎన్నికయ్యారు. ఈ నెల 12 నుంచి 14 వరకు తిరుపతిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ సందర్భంగా 68 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికైంది. ఇందులో జిల్లా కార్య దర్శిగా ఉన్న గంగా సూరిబాబును రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మహాసభ ఎన్నిక చేసింది. కాకినాడ జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు సిహెచ్.లోవరాజు, జిల్లా గర్ల్స్ కన్వీనర్ జి.చిన్ని రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జిల్లాలో విద్యారంగ సమ్యసలపై పోరాడుతూ, ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షించాలని, అందరికీ విద్య, ఉపాధి కల్పించాలని జిల్లాలో విద్యార్థి ఉద్యమాన్ని రాష్ట్రంలో ముందు పీఠిన ఉంచడం కోసం కృషి చేస్తామని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించి, భవిష్యత్తు కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు.

నూతన బి క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

నూతన బి క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని యునైటెడ్ సిఆర్‌ఎంటి ఫోరం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద క్లస్టర్ రిసోర్స్ మోనిటరింగ్ టీచర్స్ ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎలిపే రాంజీప్రసాద్ మాట్లాడారు. గత 11 ఏళ్ల నుంచి అనేక సమస్యలతో సతమతమవుతూ విద్యా శాఖలో సిఆర్‌ఎంటిలు పని చేస్తున్నారని, గత ఆరేళ్ళ నుంచి వేతనాలు పెంచకపోతే కుటుంబాలను ఎలా పోషించాలని ప్రశ్నించారు. సిఆర్‌ఎంటిలను విద్యా శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. బి.క్లస్టర్ పేరుతో ఉన్నవారికి పనిని పెంచి, మిగిలి పోయిన ఉద్యోగులను దూర ప్రాంతాలకు బదిలీలు ఆపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేసి, సిఆర్‌ఎంటిలను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈనెల 22న విజయవాడ ఎస్‌పిడి కార్యాలయం వద్ద భారీగా సిఆర్‌ఎంటిలు తరలివచ్చి డిమాండ్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. వీరి ఆందోళనకు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషాబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, యుటిఎఫ్ నాయకులు గిరి, నాగరాజు, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేకూరి రవి, ఎస్‌టియు నేత మణికంఠ, పిఆర్‌టియు నాయకులు చామంతి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరాల మీరా సాహెబ్, కోశాధికారులు డి.స్వర్ణసుధ, ఎం.నాగలక్ష్మి మండల కో ఆర్డినెటర్లు డిజె.డానియెల్, శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్, రాజాబాబు, రాజుబాబు, భాషా పాల్గొన్నారు.

ఇంధన పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - కాకినాడ

పార్లమెంటులో మాట్లాడుతున్న సానా

దేశంలో ఇంధన పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాదనాయక్ స్పష్టం చేశారు. సోమవారం రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన పరిరక్షణ పథకాల అమలుపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. ఇంధన పరిరక్షణ భవన నియమావళి కనీసం 100 కిలోవాట్ల కనెక్టెడ్ లోడ్ లేదా 120 కెవిఎ కాంట్రాక్ట్ డిమాండ్ ఉన్న కొత్త భవనాలకు వర్తిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సుమారు 1,400 పట్టణ స్థానిక సంస్థలు ఇసిబిసిని స్వీకరించాయన్నారు. అయితే అనుగుణ భవనాల రాష్ట్ర, జిల్లా వారీ జాబితాను బిఇఇ నిర్వహించడం లేదని సమాధానం ఇచ్చినట్లు స్థానిక మీడియాకు ఎంపి సాన సతీష్‌బాబు తెలిపారు.

తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వార్షికోత్సవంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

గ్రామీన ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నట్లు దేవర్ష్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ విజయ, అంజినాయక్ తెలిపారు. సోమవారం హాస్పటల్ 9వ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించారు. అలాగే అన్ని రకాల వైద్య పరీక్షలకు రాయితీ కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేతలు డాక్టర్ అంజి నాయక్, విజయ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని సదుద్దేశంతో తొమ్మిదేళ్ల క్రితం తమ ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు.అనంతరం వైద్య సిబ్బందిని సన్మానించారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

పెద్దాపురం పట్టణంలోని జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో ఐసిడిఎస్, న్యాయ సేవాధికార సంస్థ, చైల్డ్ హెల్ప్ లైన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది. పాఠశాల హెచ్‌ఎం టి.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, పారా లీగల్ అడ్వకేట్ ఎం.రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ ఎన్.అప్పలకొండ, ఎన్.హర్ష, బి.లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలం చొల్లంగిపేటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఒ శ్రీదేవి బాల్య వివాహాల వల్ల జరిగే దుష్పరిణా మాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **గండేపల్లి** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ కె.శ్రీనివాస్ పాల్గొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సత్యరెడ్డి, ఎఒ చందర్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

ప్రజాశక్తి - కాకినాడ

కోటి సంతకాల సేకరణ ప్రతుల అందజేతలో వైసిపి శ్రేణులు

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా డిమాండ్ చేశారు. జిల్లాలో వైసిపి శ్రేణులు చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రతులను సోమవారం జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తయితే ఆ గౌరవం వైసిపికి వస్తుందనే భయంతోనే కూటమి ప్రభుత్వం వాటిని ప్రయివేటీకరణ చేసేందుకు పూనుకుందని విమర్శించారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటు వ్యక్తుల చేతులలో పెట్టడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని కోటి సంతకాల సేకరణ ద్వారా స్పష్టం అయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి ఛైర్మన్ వేణుగోపాలరావు, మాజీ మంత్రిలు కురసాల కన్నబాబు, తోట నరసింహం, మాజీ ఎంపి వంగా గీత, మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు దవులూరి దొరబాబు, ముద్రగడ గిరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యర్థాలను నివారించేందుకు చర్యలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కాలవల్లోకి వదులుతున్న వ్యర్థాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని తూర్పు డెల్టా ఛైర్మన్ మొరాలశెట్టి సునీల్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఇరిగేషన్ మంత్రి కార్యాలయ ఒఎస్‌డి సుబ్బరాజుతో చర్చించినట్లు ఆయన స్థానిక మీడియాకు తెలిపారు. పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ఆధునికీకరణ, డెల్టా పరిధిలో ఉన్న లాకులకు మరమ్మతులు, చేపల చెరువులు, ఇండస్ట్రియల్ నుంచి పంట కాలువల్లోకి వదులుతున్న వ్యర్థాల నియంత్రణ వంటి అంశాలపై ఆయనతో చర్చించినట్లు వెల్లడించారు.

కార్టూ'నిజం'



పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

నివాళులర్పిస్తున్న జాయింట్ కలెక్టర్ అపూర్వభరత్, ఇతరులు

కాకినాడ కలెక్టరేట్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వభరత్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, కలెక్టరేట్ ఎఒ ఎస్.రామ్మోహన్‌రావు, సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తులూరి నాగబాబు, వాసవి డిస్ట్రిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, బోండా వీరసత్య, బోండా నూకబాబు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో ఆర్‌డిఒ కె.శ్రీరమణి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆర్య వైశ్య సేవా సంఘం అధ్యక్షుడు మట్టే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కెవి.సూర్యనారాయణ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్‌రెడ్డి, ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, సిబ్బంది, ఆర్యవైశ్య సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో వినతిపత్రాన్ని అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఆక్రమణల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పాడా కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ కుంచె చిన్న మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ పేరుతో అగ్రహారం సిఎంసి వెనుక ఉన్న ఊర చెరువు గట్టు తొలగించి ఎర్ర మట్టితో రోడ్లు వేయడం జరుగుతున్నదన్నారు. చెరువు, కాలువ గట్లను ఆక్రమించకుండా రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చెరువు గట్టుపై షెడ్డు నిర్మించడం జరిగిందని, అది గ్రామకంఠం 250 /1సర్వే నెంబర్లో ఉందన్నారు. ఇరిగేషన్ సంబంధించిన అధికారులు గతంలో పెట్టిన అర్జీకి బదులు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు, నాగేశ్వరరావు, మణి, అప్పారావు, వి.నాగు పాల్గొన్నారు.

20 నుంచి ఆర్‌టిసి మాసోత్సవాలు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 20వ తేదీ నుంచి ఎపిఎస్ఆర్‌టిసి ఆధ్వర్యంలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆర్‌టిసి జిల్లా ప్రధాన అధికారి ఎం.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మాసోత్సవాల్లో అన్ని ముఖ్య కేంద్రాల్లో 10 కిలోమీటర్ల లోపు దూరానికి, అతి తక్కువ ఛార్జీలతో తక్కువ సమయంలో డోర్ డెలివరీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని తుని, అన్నవరం, జగ్గంపేట, ఏలేశ్వరం, సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ పార్సిల్ కౌంటర్ల నుంచి వస్తువులను డోర్ డెలివరీ విధానంలో బుక్ చేసుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వృద్ధుల ఆశ్రమ భవన నిర్మాణ పనులను ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్‌మోహన్, బి.వాసు, తాతపూడి అరుణ్, వంశీ, బాలకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

మాజీ సర్పంచ్ పడాల చంటిబాబు 7వ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని గుర్రంపాలెంలో సోమవారం వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. చంటిబాబు కుమారులు భగవాన్, బాలాజీ గ్రామంలోని తండ్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పడాల రాంబాబు, పోలం సత్యనారాయణ, పోలం పద్దరాజు, పడాల పెద్ద, చంటిబాబు అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

లైంగిక దాడిపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

అత్యాచారం, లైంగికదాడిపై గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం మంగవరం గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రోహిణి, ఆమె భర్త కృష్ణమహేశ్వరరావు తల్లిదండ్రులతో కలిసి మండలంలోని దుర్గాడ గ్రామానికి వలస వచ్చారు. కత్తిపూడి గ్రామంలో చిట్టిబాబు కోడి పలావు రెస్టారెంట్లో తల్లిదండ్రులు పని చేస్తున్నారు. దుర్గాడలో ఇంటి వద్ద అనిమిరెడ్డి రోహిణి ఒంటరిగా ఉంటోంది. ఇదే అదునుగా వారి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న దగ్గర బంధువు సాకిరెడ్డి శివ కన్నారావు ఆమెను బెదిరించి పలుమార్లు ఆమెపై లైంగికంగా దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

వైద్య సేవలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆదేశించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సామర్లకోట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై వైద్యులతో ఎంఎల్ఎ చర్చించారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే ఇతర సమస్యలను కమిటీ సభ్యులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎంఎల్ఎ గైనకాలజిస్ట్‌ను వెంటనే నియమించాలని డిఎంహెచ్ఒకు ఫోన్ చేసి ఆదేశించారు. అలాగే ఆసుపత్రి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.కార్తీక్, వైద్యులు డాక్టర్ వరలక్ష్మి, టిడిపి పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి, కౌన్సిలర్ బలుసు వాసు, భీమేశ్వరాలయం ట్రస్ట్ ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మలిరెడ్డి ప్రసాద్, జయలక్ష్మి, చంద్రశేఖర్, దార్ల శ్రీను, అందుగుల జార్జి చక్రవర్తి, గోల్తి సత్యనారాయణ, మెండెం సరయ్య, తదితరులు పాల్గొన్నారు.

చాంపియన్ ట్రోఫీని అందిస్తున్న శేషారెడ్డి, తదితరులు

కోడింగ్‌లో నైపుణ్యత సాధించాలి

ప్రజాశక్తి - కాకినాడ

కోడింగ్‌లో నైపుణ్యతను సాధించేందుకు కృషి చేయాలని ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఇన్నోవేషన్ సెంటర్లో కోడింగ్ కాంటెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటుగా డిగ్రీ విద్యార్థులు ప్రస్తుత సాంకేతిక రంగంలో నిలబడాలంటే కోడింగ్ తప్పనిసరి అని అన్నారు. విద్యార్థుల ఆకాంక్ష, తల్లిదండ్రుల కలను నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో ఆదిత్య డిగ్రీ కళాశాలలలో కోడింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. కోడింగ్ వల్లనే డిగ్రీ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉత్తమ అవకాశాలను పొందుతున్నారని తెలిపారు. ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ అధునాతన సాంకేతిక రంగంలో కోడింగ్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని అన్నారు. స్వీడన్ దేశానికి చెందిన ఎస్ఇబి క్లౌడ్ ఇంజనీర్ కారుమంచి మహేష్ కోడింగ్‌కు కావాల్సిన మెలకువలను వివరించారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల విద్యార్థుల కోడింగ్ నైపుణ్యాలను వెలికి తీసి, ఉత్తమ కోడర్లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఈ కాంటెస్ట్‌లో ఉత్తమ కోడర్లను అందించిన మొదటి మూడు కళాశాలలకు ఇగ్నైట్ చాంపియన్‌షిప్ పేరుతో రోలింగ్ షీల్డ్‌తో పాటు నగదు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్‌కరుణ, బ్యూలా, వైస్ ప్రిన్సిపల్స్ సి.సత్యనారాయణ, జి.నాగ శ్రీకాంత్, కోడింగ్ ట్రైనర్ రాజేష్ బాబు, ఐటీ మేనేజర్ కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

బాలికను సత్కరిస్తున్న సభ్యులు

జయలక్ష్మికి ఘన సన్మానం..

ప్రజాశక్తి - యానాం

కర్ణాటక రాష్ట్రానికి చెందిన బాల ప్రతిభావంతురాలు నరసింహాదేవర జయలక్ష్మిని సోమవారం ఘనంగా సత్కరించారు. నాలుగేళ్ల వయస్సులోనే శ్లోక రచన ప్రారంభించిన జయలక్ష్మి ఇప్పటివరకు సుమారు 700కు పైగా శ్లోకాలను రచించి ప్రతిభను చాటుకుంది. ఈ నేపథ్యంలోనే స్థానిక రీజన్సీ పాఠశాల ఆవరణలో గురుదత్త బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాగాబట్ల సుబ్రహ్మణ్యం ప్రోద్బలంతో ఆమెను ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం టివిఎస్ఎస్‌వి.ప్రసాదరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. జయలక్ష్మి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మధునాపంతుల సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాట్ల దేవదానం రాజు, మధునాపంతుల బుచ్చి రామశాస్త్రి, పి.మార్తాండ ప్రసాద్ పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాజు

వృద్ధులు, మహిళలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

కనకాలపేటలోని జమ్ముబడవ, దొమ్మేటిపేట, తదితర గ్రామాలకు చెందిన వృద్ధులు, మహిళలకు ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు సోమవారం సుమారు 300 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి పేర్రాజు, మున్నా, పెసింగి బాబీ,జనిపిల్లి వెంకన్న బాబు, శివకృష్ణ, భాస్కర, శ్రీనివాస్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ఇన్సూరెన్స్, నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - యానాం

ఆగస్టు 22వ తేదీన దరియాలతిప్ప ఐలాండ్ నెంబర్-3 పరిధిలో ఒఎన్‌జిసి గ్యాస్ పైప్ లైన్ లీకేజ్‌తో సమీప ప్రాంత ప్రజలకు హెల్త్ ఇన్సూరెన్స్, నష్ట పరిహారం చెల్లించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఢిల్లీలో చమురు సంస్థల ప్రతినిధులకు 8 డిమాండ్లతో కూడిన అంశాలను వివరించినట్లు ఆయన సోమవారం స్థానిక మీడియాకు వెల్లడించారు. సిఎం రంగస్వామి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాన్ని పంపించామన్నారు. 60 రోజులుగా దరియాలతిప్ప, సీతారామ నగర్, బాలయోగి కాలనీ, దొమ్మటి పేట ప్రజలు ధర్నాను కొనసాగిస్తున్నారని వివరించినట్లు చెప్పారు. గ్యాస్ లీకేజ్‌తో మత్స్యకారుల సంపద భారీగా నష్టపోయిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఆయా డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

28న జాబ్ మేళా..

ప్రజాశక్తి - యానాం

వికాస్ సంస్థ ద్వారా ఈనెల 28న యానాంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పెండెం సూర్యప్రకాష్ తెలిపారు. సుమారు 40 కంపెనీలు ప్రతినిధులు నిరుద్యోగ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 15 నుంచి యానాం ఓల్డేజ్ హోమ్ వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధికి శిక్షణ దోహదం

ప్రజాశక్తి - సామర్లకోట

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాలు పెంచేందుకు శిక్షణ దోహదం చేస్తుందని విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కెఎన్‌వి. ప్రసాదరావు అన్నారు. పెసా చట్టం అమలుపై ట్రైనర్స్ ఆఫ్ ట్రైనర్స్‌కు మూడు రోజుల శిక్షణ తరగతులు సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెసా చట్టంపై పూర్తి అవగాహన పెంచుకుని, క్షేత్రస్థాయిలో అందరికీ సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలన్నారు. పంచాయతీ అభివృద్ధి అధికారులు తమ కార్యాలయ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని స్థాయిల్లో ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తోందని, ఉద్యోగులు పరస్పర సమన్వయంతో పనిచేసి పంచాయతీ రాజ్ శాఖ గౌరవాన్ని మరింత పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపల్ జి.రమణ, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ డి.శ్రీనివాసరావు, కోర్సు కోఆర్డినేటర్ చిన్నబ్బులు, ఎంపిడిఒ సుశీల, ఫ్యాకల్టీ సభ్యులు నిహారిక, రాజశ్రీ, రాజ్‌కుమార్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ఏలేరు ఆయకట్టుకు నీటి విడుదల

ప్రజాశక్తి - ఏలేశ్వరం


నీటిని విడుదల చేస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

రబీ సాగులో భాగంగాద ఏలేరు ఆయకట్టుకు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ, మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్-ఎస్.వర్మతో కలిసి సోమవారం సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు, పెద్దాపురం, జగ్గంపేట, పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాలకు చెందిన ఆయకట్టు సాగు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు ఛైర్మన్ బస్వా వీరబాబు, డిసి ఛైర్మన్ ఎస్‌జివి.సుబ్బరాజు, జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, జొన్నాడ వీరబాబు పాల్గొన్నారు.

జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు లక్ష్మీమాధవ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

మొదటి స్థానంలో నిలిచిన లక్ష్మీ మాధవన్

జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బ్లడ్ బ్యాంకు ఇన్‌ఛార్జ్ వెలుగుబంట్ల లక్ష్మీమాధవశివకుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 13, 14 తేదీలలో గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆయన 3 పతకాలు సాధించారు. 2026 ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు మధ్యప్రదేశ్ జబల్‌పూర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అథ్లెటిక్స్ విభాగం నుంచి డిస్కస్ త్రోలో పోటీల్లో పాల్గొననున్నట్లు లక్ష్మీ మాధవ్ సోమవారం విలేఖరులకు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మాధవ్‌ను సిహెచ్‌సి వైద్యురాలు సునీత, డైరెక్టర్లు అత్తిలి బాబురావు, రోళ్ల చక్రవర్తి, వాకపల్లి సరోజిని, సిబ్బంది, నాయకులు వాకపల్లి చిరంజీవిఅభినందనలు తెలిపారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. బలుసులపేటకు చెందిన చిన్నారి పేరూరు సాయికుమార్ కాలేయ మార్పిడి శస్త్రచికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలో 2001-02 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలిసి సోమవారం రూ.20 వేల ఆర్థిక సాయాన్ని పాఠశాల హెచ్ఎం తోటకూర సాయి రామకష్ణ చేతుల మీదుగా చిన్నారి కుటుంబానికి అందజేశారు.

రౌతులపూడిలో

అనారోగ్యంతో బాధపడుతున్న రౌతులపూడి గ్రామానికి చెందిన గెద్దనాపల్లి వీరయ్యకు మాజీ ఎంపిపి భాస్కర్‌బాబు కుమారుడు, టిడిపి యువ నాయకులు అశోక్ ఆర్థిక సాయాన్ని అందించారు. సోమవారం బాధితుడిని పరామర్శించిన ఆయన రూ.5 వేలను అందించారు. వికలాంగు పింఛన్ మంజూరుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కైసర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీప్రజ్ఞ సాయంతో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న అన్న క్యాంటీన్‌లో సోమవారం శ్రీప్రజ్ఞ విద్యా సంస్థల ఛైర్మన్ బండారు నాగబాబు ఆర్థిక సాయంతో పేదలకు అన్నదానం చేశారు. సోమవారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ శ్వేత, టిడిపి నాయకులు దేవరపల్లి మూర్తి, పాండ్రంకి రాంబాబు, పీలా మహేష్, రాయి సాయి, బద్ది సురేష్, నలమాటి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ 6 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆర్‌డిఒ కె.శ్రీరమణి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆరుగురు అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూనె గింజల సాగుపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వాలుతిమ్మాపురం ఆర్ఎస్‌కె వద్ద నూనె గింజల పంట సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. సర్పంచ్ సైనం బుల్లెమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వ్యవసాయ శాఖ ఎడిఎ నల్లి దైవకుమార్ మాట్లాడారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న నూనె గింజల పంటలను పండించడం ద్వారా రైతులు అధికాదాయం పొందవచ్చన్నారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఐ.సుధీర్‌కుమార్, డాట్ శాస్త్రవేత్త డాక్టర్ శర్మ నువ్వు సాగులో యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సంజయ్‌కుమార్, ఎఇఒ ఎన్‌వి.ప్రసాద్, కార్యదర్శి వెంకట్, సైనం సాల్మన్ రాజు, ఏసుబాబు, రైతులు పాల్గొన్నారు.

అదనపు తరగతుల పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

అదనపు తరగతులను విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ-1 వై.శివరామకృష్ణయ్య సూచించారు. సోమవారం పట్టణంలోని అయోధ్యరామపురం పిఎం మున్సిపల్ హైస్కూల్ నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న డైలీ టెస్టులు, రెమెడియల్ బోధన విధానాలను స్వయంగా పరిశీలించారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎఇ మాధురి మాట్లాడుతూ భావితరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతీ పౌరుడు విద్యుత్ ను పొదుపుగా వినియోగించుకోవాలని, విద్యుత్‌ను పొదుపు చేస్తే దానిని ఉత్పత్తి చేసినట్లే అన్నారు. ఇంటిలో ఉపయోగించే వివిధ విద్యుత్ పరికరాలను ఏవిధంగా ఉపయోగిస్తే విద్యుత్‌ను ఆదా చేయవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలరాజు, అధ్యాపకులు పివివి.సత్యనారాయణ, గోపాలకృష్ణ, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రాజపూడి గ్రామానికి చెందిన అనారోగ్యానికి బాధితుడు సమ్మెట ప్రసాద్‌కు మణికర్ణిక టీమ్ సభ్యులు ఆర్థిక సాయాన్ని అందించారు. అనారోగ్యంతో జీవనోపాధి లేక ప్రసాద్ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆ విషయాన్ని తెలుసుకున్న టీమ్ సభ్యుడు పత్తిగుళ్ల దుర్గాప్రసాద్ ఆ కుటుంబానికి నెలకు సరిపడే కిరాణా సరుకులు, 25 కిలోల బియ్యాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు గున్నాబత్తుల వీరబాబు, పులిగ రమేష్, కమ్మిల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవ కేంద్రం పునఃప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక బాలా త్రిపుర సుందరి ఆలయం ఎదురుగా యుఐడిఎఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఆధార్ సేవ కేంద్రం సోమవారం పున్నప్రారంభమైంది. యుఐడిఎఐ హైద్రాబాద్ ప్రాజెక్టు మేనేజర్ షేక్ జావీద్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆధార్ సేవ కేంద్రం మేనేజర్ కె.శ్రీనివాస్‌వర్మ మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలను మరింత సులభతరంగా చేరువ చేసే లక్ష్యంతో ఆధార్ సేవ కేంద్రంలో సాంకేతికతను పునరుద్ధరించేందుకు గత నెల 27న మూసివేసినట్లు తెలిపారు. తిరిగి నూతన సాంకేతికతతో సోమవారం సేవలను పున్న ప్రారంభించామన్నారు. ప్రజలందరూ ఆధార్ సేవా కేంద్రం సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సేవ కేంద్ర ఆపరేషన్స్ మేనేజర్ శశిధర్‌కుమార్, సాయి, పాల్గొన్నారు.

కోటి సంతకాల ప్రతుల తరలింపు

ప్రజాశక్తి - సామర్లకోట

ర్యాలీగా కాకినాడ వెళ్తున్న వైసిపి శ్రేణులు

వైద్య విద్య ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో సేకరించిన సంతకాల ప్రతులను కాకినాడకు తరలించారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయం నుంచి కాకినాడకు తరలిన వైసిపి ద్విచక్ర ర్యాలీని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోజెస్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, వైసిపి నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, దవులూరి సుబ్బారావు, సెపేని రూప, సురేష్, పాలికి కుసుమ, చంటిబాబు, పాగా సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహ రుణాల రద్దు కోసం వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు టిడ్కో గృహాలపై ఉన్న రుణాలను పూర్తిగా రద్దు చేయాలని లబ్ధిదారులు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పను కోరారు. సోమవారం లబ్ధిదారులు ఎంఎల్ఎను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సుమారు పదేళ్ల క్రితం అప్పులు చేసి టిడ్కో గృహం కోసం ప్రభుత్వానికి లబ్ధిదారుని వాటాను చెల్లించామని అన్నారు. అప్పటి నుంచి రుణాలపై వడ్డీలు చెల్లిస్తూ వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కేటాయించిన ఇళ్లలోకి వెళ్లిన తర్వాత బ్యాంకు అధికారులు వచ్చి రుణాలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని వాపోయారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తమ రుణాలను పూర్తిగా రద్దు చేసి న్యాయం చేయాలని, టిడ్కో గృహ సముదాయాల వద్ద తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు వెంటనే కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యమే రాష్ట్ర వ్యాప్త సమస్యగా ఉందన్నారు. సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావుపేట, కాకినాడ - 533 004

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు 2002.)

ఋణగ్రహీత : (1) శ్రీ కొరిపెల్ల విజయ భాస్కరరావు, తండ్రి : సత్యనారాయణ, డోర్.నెం. 2-6, పాణింగపల్లి గ్రామం, కె. గంగవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, **(2) శ్రీమతి కొరిపెల్ల కృష్ణకుమారి,** భర్త : భాస్కరరావు, డోర్.నెం. 2-6, పాణింగపల్లి గ్రామం, కె. గంగవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

అకౌంట్ నెంబర్ : హౌసింగ్ లోన్ 30895983349, బ్రాంచ్ : భారతీయ స్టేట్ బ్యాంక్, రామచంద్రపురం బ్రాంచ్, రామచంద్రపురం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

చెల్లించవలసిన మొత్తం : హౌసింగ్ లోన్ అకౌంట్: 30895983349నకు రూ.1,06,348/- (రూపాయల ఒక లక్షల ఆరువేల మూడువందల నలభైఎనిమిది మాత్రమే) ది. 23-09-2025 వరకు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఇతర ఖర్చులు.

డిమాండ్ నోటీస్ తేది : 23-09-2025

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, కె. గంగవరం మండలం, ద్రాక్షారామం సబ్ రిజిస్ట్రీ పాణింగపల్లి గ్రామ పంచాయతీ ఏరియా, పాణింగపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం. 55-5, డోర్ నంబర్ 4-62 దగ్గర, మొత్తం ఎ.2.74 సెంట్ల స్థలములో దక్షిణం వైపు ఎ.1.59 సెంట్లలో మధ్యస్తమైన ఎ.0.53 సెంట్ల విస్తీర్ణంలో వాయువ్యములో గల 181 చ॥గ॥ల స్థలం మరియు అందరి ఆర్.సి.సి. భవనం. డాక్యుమెంట్ నెం.3445/2008, తేది 8-12-2008 గల. కరిపెల్ల సత్యనారాయణగారి కుమారుడు కొరిపెల్ల విజయ భాస్కర రావుకు చెందినది.

సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం) : తూర్పు : 28'6" కమ్మ లక్ష్మినారాయణ గారి స్థలం. **దక్షిణం :** 58'0" కొరిపెల్ల విజయభాస్కరరావుగారి స్థలం; **పడమర :** 27'6" రోడ్డు; **ఉత్తరం :** 58'0" కమ్మ లక్ష్మి నారాయణ గారి స్థలం

పైన ఉదహరించిన పేరు గల ఋణగ్రహీత భారతీయ స్టేట్ బ్యాంక్, రామచంద్రపురం బ్రాంచ్, రామచంద్రపురం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి హౌసింగ్ లోన్ / టెర్మ్ లోన్ పొందియున్నారు. హామీలు / స్థిరాస్తుల తనఖాపై హామీదారుల పూచీకత్తుననుసరించి పైన పేర్కొన్న ఋణగ్రహీతకు బ్యాంకు ఋణం ఇవ్వడం జరిగింది. పైన పేర్కొన్న ఋణగ్రహీత బ్యాంకు షరతులు, నిబంధనలను అనుసరించి ఋణము పొందియున్నారు. మరియు సదరు ఋణగ్రహీత సక్రమంగా ఋణము చెల్లించనందున, వారి ఖాతాను NPAగా రిజర్వు బ్యాంకు ఆదేశాలననుసరించి పరిగణించడమైనది. SARFAESI ACT క్రింద జారీ చేయబడిన ఈ నోటీసు ఋణగ్రహీత చిరునామా సక్రమంగా లేనందువల్లను లేక వారు ప్రస్తుత చిరునామాలో లేనందువల్లను లేక ఎలాంటి సమాధానం మీ నుండి అందలేని కారణంగా లేక మీకు పంపబడిన డిమాండు నోటీసును వెనక్కి త్రిప్పి పంపుట వలన ఈ నోటీసు ప్రచురితమైన తేది మొదలుకొని 60 రోజుల వ్యవధిలోగా ఋణగ్రహీత పైన పేర్కొన్న చెల్లించవలసిన అసలు వడ్డీ (అంగీకరించిన వడ్డీ రేటు) మరియు ఇతరత్రా ఖర్చులు, మీ కారణంగా బ్యాంకుకు సంబంధించిన ఖర్చులు అన్నిటినీ అణా పైసలతో సహా బ్యాంకుకు చెల్లించవలెను. లేని పక్షంలో వసూళ్ళ నిమిత్తం ఋణగ్రహీతపై SARFAESI ACT క్రింద తగు చర్యలు తీసుకొనబడతాయి.

తేది : 15-12-2025
ప్రదేశం : కాకినాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పురపాలక సంఘ కార్యాలయము, పిఠాపురం

ఆర్.ఓ.సి. నెం.2039/2011-A1, తేది.15-12-2025

బహిరంగ వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘమునకు 2025-2026 సంవత్సరమునకు సంబంధించి మున్సిపల్ కళ్యాణ మండపము నెలవారి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై 3 సంవత్సరములు పాటు లీజుకు ఇచ్చు నిమిత్తం తేదీ.22-12-2025 న అనగా సోమవారం మధ్యాహ్నం 3.00లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. కావున ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొని లీజును పొందగలరు.

వ. నెం.	లీజు వివరములు	ముందుగా చెల్లించవలసిన సొమ్ము	సాల్వెన్సీ విలువ	చెక్కులు
1	మున్సిపల్ కళ్యాణమండపం	5.00 లక్షలు	2,00,000/-	2 ఖాళీ చెక్కులు

షరతులు:
1. ఈ వేలం వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు క్రింది సంతకముదారులకు పూర్తి అధికారము కలదు.
2. కౌన్సిల్ వారి నిర్ణయమునకు లోబడి మాత్రమే మీకు ఉత్తర్వులు జారీ చేయబడును.

సం/- **కమిషనరు,** పిఠాపురం పురపాలక సంఘం

పురపాలక సంఘ కార్యాలయము, నిడదవోలు

ఆర్.ఓ.సి. నెం.13/2025/ఇ1, తేది.15-12-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము రూ. 18.22 లక్షల అంచనాల విలువ గల 4 పనులు చేయుటకు 7 రోజుల కాలపరిమితి కలిగిన షార్ట్ టెండరును, మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము రూ. 23.63 లక్షల అంచనాల విలువ గల 2 పనులు చేయుటకు 14 రోజుల టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించడి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.13-12-2025 సాయంత్రం గం॥ 03.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.29-12-2025 ఉదయం గం॥ 10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.29-12-2025 ఉదయం గం॥ 11.00ల వరకు
4) టెండరు తెరచుట : తేది.29-12-2025 ఉదయం గం॥ 11.30ల నుండి

పై తెలిపిన పనులలో షార్ట్ టెండరు

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.13-12-2025 సాయంత్రం గం॥ 03.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.20-12-2025 ఉదయం గం॥ 10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.20-12-2025 ఉదయం గం॥ 11.00ల వరకు
4) టెండరు తెరచుట : తేది.20-12-2025 ఉదయం గం॥ 11.30ల నుండి

సం/- **శ్రీమతి టి.ఎల్.పి.ఎస్.ఎస్.కృష్ణవేణి**
కమిషనరు
నిడదవోలు పురపాలక సంఘము

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE KAKINADA
F.D.P.No. 1223/2018 in O.S.No. 83/2006

Between:-
Damu Rajyalakshmi and Others ...**Petitioners-Plaintiffs**
And
Mangu Sriramarao and Others ...**Respondents-Deffendants**

To:-
R10. Sunkara Srinivasa Rao S/o Rangayya, Age 48 years, business, D.no. 27-04-14,Temple Street, Kakinada.
R11. Sunkara Anupama W/o Srinivasa Rao, Age 44 years, business,D.no.27-04-14,Temple Street, Kakinada.
R12. Sayyed Jilani S/o Sayyad Moosa, Age 38 years, D.no. 3-15B-17a,Racherlapeta, Panduranga Temple Street, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 10,to12 రెస్పాండెంట్స్ అయిన మీకు F.D.P.No. 1223/2018 లో శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాల యాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.22-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
తాడిమళ్ళ వెంకట రమణమూర్తి
శ్రీమతి తాడిమళ్ళ రాజరాజేశ్వరి
న్యాయవాదులు, కొవ్వూరు
సెల్.9963383555

పాస్ పోర్ట్ పడిపోయినది

నా పేరు పితాని రాము, తండ్రి: నాగేశ్వరరావు తొండవరం గ్రామం, అంబాజీపేట మండలం డోర్ నెంబర్ 2-104 ,10-11-2025 తేదీన నా పాస్‌పోర్ట్ జిరాక్స్ తీసుకునేందుకు మా ఇంటి వద్ద నుండి అంబాజీపేట వెళ్లే మార్గంలో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.**R4547407** పడిపోయినది. దయచేసి దొరికిన వారు నా అడ్రసుకు పంపించ కోరుచున్నాము.

పితాని రాము
తండ్రి నాగేశ్వరరావు
ముహూర్తాల చెరువు
తొండవరం గ్రామం అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9912912699

CHANGE OF NAME

I **KAKARA JAYALAKSHMI** W/o Venkatarao Resident of Door no 3-109,Sakhinetipalli Village & Mandal, Dr.B.R.Ambedkar konaseema District, A.P.Have changed my name from **NALLI JAYALAKSHMI** (old name) to **KAKARA JAYALAKSHMI** (new name). Hence after all my documents (passport.....etc)and correspondence will continue with my new name **KAKARA JAYALAKSHMI.**

LOST OF MY ORIGINAL PASSPORT

On 13-12-2025 at about 11 AM while I was proceeding towards the colour xerox centre from my house D.No. 82-16-50, Barma Colony, Rajamahendravaram to Gandhipuram-3, Rajamahendravaram by my motor cycle as a Pillion ridor along with my Original Passport bearing No. **A 3781664** issued by the passport office at Hyderabad **on 11-09-1997** when I reached the colour xerox centre, Gandripuram-3, Rajahmundry I found missing the same. I request the public to believe the same to me if it will be traced.
Rajahmundry, Dt.14-12-2025

PUTRA DIVAKRUPA
Cell: 80089 15474

CHANGE OF NAME

I, **SHAIK FATIMA ZAHERA,** W/o. Shaik Mohamad Basha, D.No. 13-15-60/2, Kotilingala Peta, Sathram Veedhi, VTC: Rajahmundry Urban, E.G.District, A.P., Pin: 533101, I have changed my name from **TANGETI VENKATA LAXMI** (Old Name) to **SHAIK FATIMA ZAHERA** (New Name). Hence forth Iam being called **SHAIK FATIMA ZAHERA,** W/o. Shaik Mohamad Basha, for all purpose.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కొవ్వూరు
O.S.No.171/2004

కోయ మాధవరావు ...వాది
మరియు
కోయ లక్ష్మీబాయి వగైరాలు ...ప్రతివాద్లు
టు.
7. కోయ మధుసూదన ప్రసాద్ S/o. (లేటు) సుబ్బారావు, C/o. Padma Nursing Home, Near Menta Vari Satram, Powerpet, Eluru.
8. కోయ శ్రీనివాసరావు S/o. (లేటు) సుబ్బారావు, C/o. Padma Nursing Home, Near Menta Vari Satram, Powerpet, Eluru.
9. ముత్యాల పద్మజ W/o. రామసుబ్బారావు, Gandredu Gollalamamidada Mandal, E.G.Dt.

పై నెంబరు దావాలో 7 టు 9 ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమనులు పంపించు చున్ననూ మీరు బుద్ధి పూర్వముగా తీసుకొనకుండా నిలువరించుచున్నందున శ్రీ కోర్టువారు సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయమని ఆర్డరు వేసినందున, యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది.కావున **ది.31-12-2025**వ తేది ఉదయం **గం॥10.30ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమగును.

వాయిదా తేది.31-12-2025

MADDIPATI SRINIVAS
Advocate,Kovvur.
Cell.9346650165

నోటీసు
మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.353/2024, I.A.No.719/2017 in O.S.No. 11/2016

Between:-
చొప్పిర్ల సునీల్ రాఘవేంద్ర స్వామి అండ్ అనదర్స్ ...**పిటీషనర్స్/వాదులు**
మరియు
చొప్పిర్ల సుబ్బరాజు అండ్ అనదర్స్ ...**రెస్పాండెంట్లు/ప్రతివాదులు**

టు.
రెస్పాండెంట్.21
గౌనెల ఫాల్గుణరావు తండ్రి(లేటు)వెంకటరావు, హిందు వయస్సు 45సం॥లు గ్రామపంచాయితీ ఆఫీసు దగ్గర సర్పవరం గ్రామం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

డిఫాల్ట్ ఆర్డర్‌ను సెట్ అసైడ్ చేయమని దాఖలు చేసిన పై నెంబరు పిటిషనులో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నాందున పై కోర్టు వారి ఆదేశం ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నంబరు గల పిటిషను **16-12-2025**వ తేదీను వాయిదా అయివున్నది. కావున ఆరోజు ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టువారి ఎదుల మీరు స్వయముగా కాని, ఒకీలు ద్వారా కాని హాజరు అయ్యి పై పిటిషనులో మీకేమయినా ఆక్షేపణలు వుంటె తెలియచేయవలెను. లేనిచో పై పిటిషన్‌ను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయడం అయినది)

పి.వి.ఎస్.ఆర్.మూర్తి
అడ్వకేట్
పిఠాపురం — కుంచివారి వీధి, పిఠాపురం
ది.28-11-2025 — సెల్.9848006149